## 2+ కస్టమర్లకు గుడ్‌న్యూస్
## రీఛార్జ్‌లపై కొత్త ఆఫర్

ప్రముఖ టెలికాం ఆపరేటర్ వొడాఫోన్ ఐడియా తమ 2+ హ్యాండ్‌సెట్ వినియోగదారుల కోసం సరికొత్త "వీ గ్యారెంటీ" ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ వినూత్న పథకం కింద, రూ. 199 ఆపై విలువ కలిగిన అపరిమిత ప్రీపెయిడ్ వాయిస్ ప్యాక్‌లపై వినియోగ దారులకు సంవత్సరంలో మొత్తం 24 రోజుల అదనపు వ్యాలిడిటీ ప్రయోజనం లభిస్తుంది. వీ గ్యారెంటీ కింద రూ. 199 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల ప్రతి అపరిమిత వాయిస్ రీఛార్జ్ ప్యాక్‌పై 2 రోజుల అదనపు వ్యాలిడిటీ కస్టమర్ ఖాతాకు జమ అవుతుంది. ఈ 24 రోజుల అదనపు వ్యాలిడిటీ 12 నెలల వ్యవధిలో క్రెడిట్ అవుతుంది.



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 3 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 56






PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# మనమే నంబర్ వన్

- తలసరి ఆదాయం, రెవెన్యూ, శాంతిభద్రతల పరిరక్షణ, డ్రగ్స్ నియంత్రణలో మనమే నంబర్-1
- ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెల పనిచేయండి
- సామాజిక బాధ్యతగా పేదలకు సేవలందించండి
- వైద్యులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- నిమ్స్, ఉస్మానియా లాంటి ఆసుపత్రుల్లో వారం రోజులు పనిచేసినా చాలు
- సేవలందించేందుకు అమెరికా వైద్యులు సిద్ధం..
- అందరి కోసం ఓ వేదిక
- ఏఐజీ ఆస్పత్రి సేవలు మనకందరికీ గర్వకారణం
- డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి భారతరత్న కోసం తన వంతు కృషి చేస్తానన్న సీఎం
- బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రి ప్రారంభం



**సూర్య న్యూస్ హైదరాబాద్/బంజారాహిల్స్**

'రాష్ట్రంలో చదువుకున్న వైద్యులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నా. ఏడాదిలో 11 నెలలు మీకు నచ్చిన ఆసుపత్రిలో, మీకు నచ్చిన వేతనానికి పనిచేయండి. మీకు నచ్చిన జీవితాన్ని లీడ్ చేయండి. మిగతా నెలరోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయండి. సామాజిక బాధ్యతగా పేదలకు వైద్యం అందించండి..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. నిమ్స్, ఉస్మానియా వంటి ఆసుపత్రుల్లో వారం రోజులు పనిచేసినా చాలని, ఏ ఆసుపత్రిలో పనిచేయాలనుకుంటున్నారో ముందుగా తెలియజేయాలని కోరారు. అమెరికా నుంచి వచ్చే వైద్యులూ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇటువంటి వారందరినీ ఒక వేదికపైకి తీసుకొస్తామని తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆసుపత్రి ప్రారంకోత్సవంలో ఆయన మాట్లాడారు. 'ఈ రోజు ఖరీదైనది ఏదైనా ఉందంటే అది వైద్యం. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజీవ్

- మిగతా 2లో



# శత్రు భీకర అపాచీలొస్తున్నాయ్

- ఈ నెలలోనే భారత్‌కు రానున్న అపాచీ యుద్ధ హెలికాప్టర్లు
- ఐదేళ్ల నిరీక్షణ తర్వాత అమెరికా నుంచి ఎగిరొస్తున్న లోహవిహంగాలు !

**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ తన వైమానిక సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసుకుంటున్న తరుణంలో భారత వాయుసేనకు అమెరికా నుంచి తీపి కబురు అందింది. ఐదేళ్ల క్రితంనాటి ఒప్పందంలో భాగంగా తొలి దఫా అపాచీ యుద్ధ హెలికాప్టర్లను అందజేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అమెరికా నుంచి

- మిగతా 2లో

# పేదలకు రేషన్ భరోసా!

- కొత్తగా 2.4 లక్షల కార్డులు రాష్ట్రవ్యాప్తంగా 11.30 లక్షల మందికి లబ్ధి
- 14న తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సభ
- సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు రేషన్‌కార్డు పత్రాలు
- నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా పంపిణీ..



**సూర్య న్యూస్ హైదరాబాద్**

పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా కొత్త రేషన్ కార్డుల్ని మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 11.30 లక్షల మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. లక్షల మందికి రేషన్ లబ్ధి కలగనున్న నేపథ్యంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో నిర్వహించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రిని కొద్దిరోజుల క్రితం కలిసిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుకు ఈ సమాచారం అందడంతో

- మిగతా 2లో



# గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఖర్గే దిశానిర్దేశం చేస్తారు
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 500 మందిని సమ్మేళనానికి తరలించేందుకు నాయకులు కృషి చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ శ్రేణులకు పిలుపు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ

- మిగతా 2లో

# శాంతియుత ప్రపంచమే భారత్ ఆకాంక్ష



- ప్రధాని వారం రోజుల విదేశీ పర్యటన ప్రారంభం
- ఘనా రాజధాని అక్రాలో ఘన స్వాగతం
- బ్రిక్స్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యానికి కట్టుబడి ఉంటాం
- వ్యవస్థాపక దేశం హోదాలో ఆ కూటమి బలోపేతానికి అన్ని చర్యలు



# రూ.2,000 కోట్లు దోచేసే కుట్ర

- ఏజేఎల్ ఆస్తులు కొట్టేయడానికి సోనియా, రాహుల్ ప్రయత్నించారు
- హెరాల్డ్ కేసులో ఈడీ వాదనలు

# ఈ నెలంతా వానలే!

**జూలై నెల వర్షపాతం అంచనాలను విడుదల చేసిన ఐఎండీ**

**జూన్ నెలలో 20 శాతం లోటు వర్షపాతం..ఐదేళ్లలో ఇదే తొలిసారి**



**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాష్ట్రంలో వానలు జోరందుకున్నాయి. గత నెలలో వర్షాభావ పరిస్థితులు చోటు చేసుకోగా, ఈ నెలలో మాత్రం పరిస్థితులు ఆశాజనకంగా ఉండనున్నాయి. నైరుతి రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండటంతో ప్రస్తుతం వానలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై నెలలో వర్షాలు సాధారణం కంటే అధికంగా కురిసే అవకాశమున్నట్టు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఈ మేరకు జూలై నెల వర్షాల అంచనాలను బుధవారం విడుదల చేసింది. ఈ నెలలో 22.74 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే... సాధారణం కంటే

- మిగతా 2లో

# మనమే నంబర్ వన్

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ ప్రారంభించారు. అప్పట్లో రూ.2 లక్షలు ప్రకటిస్తే, ఈ రోజు దానిని రూ.10 లక్షలకు పెంచాం. సీఎంఆర్ఎఫ్ కింద రూ.1,400 కోట్లు చెల్లించాం. ఇదంతా రోగం వచ్చిన తర్వాత బాగు చేయడానికి ఖర్చు చేస్తున్నాం. కానీ రోగాలను నివారించేందుకు ముందస్తుగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉంది. 60 ఏళ్ల క్రితం ఇందిరాగాంధీ సమయంలో హైదరాబాద్‌లో ఐడీపీఎల్ ప్రారంభించారు. డాక్టర్ రెడ్డీస్, ఎస్ఓఎల్, హెటిరో యాజమాన్యాలు ఐడీపీఎల్ మాజీ ఉద్యోగులేనని భావిస్తున్నా. ఏఐజీ ఆసుపత్రికి వైద్య సేవల కోసం 66 దేశాల నుంచి రోగులు వస్తున్నారు. ఇది మనందరికీ గర్వకారణం. గతంలో ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ ఉండేది. ఇప్పుడు వైద్యం అంటే లావాదేవీలన్నట్లుగా మారింది. అయితే నగర ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తెచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్నా. ఆయన హైదరాబాద్‌కు, తెలంగాణకు గొప్ప పేరు తీసుకొచ్చారు. నాగేశ్వర్‌రెడ్డి సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఆయనకు భారతరత్న ఒక్కటే మిగిలి ఉంది. భారతరత్నకు ఆయన అర్హులు. దీని కోసం ముఖ్యమంత్రిగా నావంతు ప్రయత్నం చేస్తా. ఆయనకు ఖచ్చితంగా భారతరత్న వస్తుందని భావిస్తున్నా..' అని సీఎం చెప్పారు.

డిసెంబర్ నాటికి అందుబాటులోకి 7 వేల పడకలు 'గోషామహాహల్‌లో రూ.3 వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి పనులు ప్రారంభించాం. హైదరాబాద్ నిమ్స్, వరంగల్‌లో 2 వేల పడకల చొప్పున, టిమ్స్ అల్వాల్, ఎల్‌బీనగర్, సనత్‌నగర్‌లో వెయ్యి పడకల చొప్పున కొత్తగా మొత్తం 7 వేల పడకలు ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వ ఆసుపత్రి అనగానే ఉన్న ప్రతికూల అభిప్రాయాన్ని దూరం చేసేలా పనిచేస్తున్నా..' అని ముఖ్యమంత్రి తెలిపారు.




**జపనీస్ నేర్చుకోవాలి**

'రాష్ట్రంలో విద్యకు రూ.21,500 కోట్లు, వైద్యానికి రూ.11,500 కోట్ల వ్యయంతో అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జీసీసీ, ఐటీ రంగాల్లో హైదరాబాద్ ప్రపంచ గమ్యస్థానంగా నిలుస్తోంది. మధ్య, తూర్పు దేశాల నుంచి వచ్చే రోగులు ఢిల్లీ, బెంగళూరు, కొల్‌కతాలో దిగి హైదరాబాద్ చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రిని కలిసి హైదరాబాద్‌కు నేరుగా విమానాలు నడిపించాలని కోరాం. జపాన్‌లో వయసు పైబడిన వారు అధికంగా ఉన్నారు. అక్కడ వైద్య సేవలు ఎక్కువగా అవసరం ఉన్నాయి. కాబట్టి మన దగ్గర నర్సింగ్ సిబ్బంది జపాన్ భాష నేర్చుకోవాలి..' అని రేవంత్ సూచించారు.

**తెలంగాణ ప్రణాళికలో నాగేశ్వర్‌రెడ్డి భాగస్వాములు కావాలి**

'భారత్ 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా ముందుకెళుతోంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను వచ్చే పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రభుత్వం డాక్యుమెంట్ తయారు చేస్తోంది. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుంది. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి, ఒక్కొక్కరికి యూనిక్ నంబరుతో గుర్తింపు కార్డు అందిస్తాం. రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నా.

**మనమే నంబర్ వన్**

తలసరి ఆదాయం, రెవెన్యూ, శాంతిభద్రతల పరిరక్షణ, డ్రగ్స్ నియంత్రణలో మనమే నంబర్–1. డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఇటీవల దుబాయ్‌లో నిర్వహించిన పోటీలో హైదరాబాద్‌కు ప్రథమ బహుమతి వచ్చింది. నగర సీపీ సీవీ ఆనంద్ దాన్ని అందుకున్నారు. ఇలాంటివన్నీ మనం బ్రాండింగ్ చేసుకోవాలి. ఇటీవల ఒకవైపు యుద్ధ వాతావరణం.. మరోవైపు ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్నాయి. శాంతిభద్రతల సమస్యపై చర్చలు జరుగుతున్న సమయంలో.. హైదరాబాద్‌లో ప్రపంచ దేశాలకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా హైలీ ప్రొటెక్టెడ్ సిటీ (అధిక రక్షణతో కూడిన నగరం) అనే విశ్వాసాన్ని కల్పించగలిగాం. అయితే కొన్ని దేశాలు భారత్‌ను ఇంకా వెనుకబడిన దేశంగానే చూస్తున్నాయి. దీన్నుంచి బయటపడాలి..' అని సీఎం అన్నారు.

**140 గ్రామాలు దత్తత తీసుకున్న ఏఐజీ**

ఏఐజీ ఆసుపత్రుల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు సమీపంలోని 140 గ్రామాలను తాము దత్తత తీసుకున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో మెడికల్ కేర్ బాధ్యతలు తాము నిర్వరిస్తున్నామని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీదారులు ఏఐజీని సందర్శించి, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఇలాంటి అధునాతన టెక్నాలజీ లేదని వ్యాఖ్యానించినట్లు తెలిపారు.

# త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు

హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని, అందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... సీపీఎం నేతలతో పేర్కొన్నారు. సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి... సీఎంను బుధవారమిక్కడ కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "గోదావరి, కృష్ణా నదుల నికర, మిగులు జలాల వాటాల విషయంలో కేంద్రం ఎటూ తేల్చట్లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య తగవు పెడుతోంది. తెలంగాణ అభివృద్ధికి సహకరించట్లేదు. కేరళలో వామపక్ష ప్రభుత్వాన్ని ఎలా ఇబ్బంది పెడుతోందో మీకు తెలుసు. తమిళనాడుదీ అదే పరిస్థితి" అని సీపీఎం నేతలకు వివరించినట్లు తెలిసింది. గచ్చిబౌలి, బాగ్‌లింగంపల్లిలో సీపీఎంకు ఉన్న ట్రస్ట్ భవనాలకు పన్ను చెల్లించాలని అధికారులు



నోటీసులు ఇచ్చారని, సేవాభావంతో పని చేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా... పరిశీలిస్తామని సీఎం బదులిచ్చినట్లు సమాచారం. ఆగస్టు 1వ తేదీన జరిగే నవ తెలంగాణ దినపత్రిక వార్షికోత్సవానికి రావాలని ముఖ్యమంత్రిని ఈ సందర్భంగా సీపీఎం నేతలు కోరారు. సీఎంను కలిసిన వారిలో నవతెలంగాణ ఎడిటర్ రమేష్, సీజీఎం ప్రభాకర్ కూడా ఉన్నారు.


**ముఖ్యమంత్రితో తెజస బృందం భేటీ**

జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం తెలంగాణ జన సమితి (తెజస) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం నేతృత్వంలో ఆ పార్టీ ప్రతినిధులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించి... ఉద్యమకారులు, నిరుద్యోగులు, రైతుల సమస్యలపై ముఖ్యమంత్రికి వారు వినతిపత్రం అందజేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి తెజస సూచనలను స్వీకరించడానికి తామెప్పుడూ సిద్ధంగా ఉంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు. సమావేశంలో తెజస నేతలు సయ్యద్ బద్రుద్దీన్, అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్‌రావు, కుంట్ల ధర్మార్జున్, బైరి రమేశ్, పల్లె వినయ్‌కుమార్, నిజ్జన రమేశ్ ముదిరాజ్, ఆశప్ప, సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కులానికీ గ్రేడింగ్..!

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(ఎస్ఈఈఈపీసీ)– 2024 గణాంకాల ఆధారంగా స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రతి కులానికి గ్రేడింగ్ ఇచ్చింది. ఎస్ఈఈఈపీసీ–2024ను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా స్వతంత్ర నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ సర్వే గణాంకాలను లోతుగా పరిశీలించి, వివిధ కోణాల్లో విశ్లేషణ చేసిన అనంతరం రాష్ట్రంలోని 242 కులాలకు గ్రేడింగ్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికను సైతం రూపొందించింది. పది రోజుల్లో ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు స్వతంత్ర నిపుణుల కమిటీ సిద్ధమైంది. ఈ కమిటీ బుధవారం జూబ్లీహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సమావేశమైంది. కమిటీ చైర్మన్ జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్మన్ కంచె ఐలయ్య, కన్వీనర్ ప్రవీణ్ చక్రవర్తి, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, డాక్టర్ సుఖ్‌దేవ్ థొరోట్, డాక్టర్ హిమాన్షు, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భుక్య, ప్రొఫెసర్ పురుషోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిటీ కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. సమావేశం అనంతరం కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కన్వీనర్లు మీడియాతో మాట్లాడారు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఈఈఈపీసీ%–%2024 అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో, శాస్త్రీయంగా నిర్వహించిందన్నారు. సర్వే నివేదిక దాదాపు మూడు వందలకు పైగా పేజీల్లో ఉందని, ఆ నివేదికను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత కులాల వారీగా గణాంకాలను క్రోడీకరించి ప్రతికులానికి (కంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్) గ్రేడింగ్ (ర్యాంకింగ్) ఇచ్చినట్లు తెలిపారు. దేశంలో ఇప్పటివరకు ఇలాంటి విశ్లేషణ ఏ రాష్ట్రంలో జరగలేదని, తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం పక్కా గణాంకాలతో నిర్వహించిందన్నారు. ఈ అధ్యయనానికి



సంబంధించి తుది నివేదిక తయారైందని, వారం, పది రోజుల్లో ప్రభుత్వం సమయం ఇచ్చిన వెంటనే నివేదికను సమర్పించనున్నట్లు వివరించారు. ఈ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరతామన్నారు.

## గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, పార్టీ ముఖ్య నేతలు తదితరులు హాజరవుతారని బుధవారం ఆయనొక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఖర్గే దిశానిర్దేశం చేస్తారన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 500 మందిని సమ్మేళనానికి తరలించేందుకు నాయకులు కృషి చేయాలని పొన్నం కోరారు.

సమ్మేళనం కోసం కంట్రోల్ రూం: మహేశ్‌కుమార్‌గౌడ్

ఎల్బీ స్టేడియంలో ఈ నెల 4న జరగనున్న 'గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం' కోసం పీసీసీ ఆఫీస్ బేరర్లతో గాంధీభవన్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, నిర్వాహకులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను సమన్వయం చేస్తూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి ఈ కంట్రోల్ రూం పని చేస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మేళనానికి సంబంధించి వివరాల కోసం పీసీసీ ఉపాధ్యక్షులు కైలాశ్ కుమార్(9494227444), సురేశ్‌కుమార్(9849013524), అఫ్సర్ యూసుఫ్ జాహి(9391158997), జగదీశ్వర్‌రావు(9000279999), ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్(9885298353)లను సంప్రదించాలని సూచించారు.

## పేదలకు రేషన్ భరోసా!

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాట్లపై ఆయన దృష్టి సారించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సీఎం కార్యక్రమానికి ఈ నెల 14వ తేదీని ఖరారు చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆ రోజు వెయ్యి మంది లబ్ధిదారులకు రేషన్‌కార్డుల్ని పత్రాల రూపంలో అందించనున్నట్లు తెలిసింది. కొత్త రేషన్‌కార్డుల పంపిణీని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా నిర్వహించేలా కార్యాచరణను ప్రభుత్వం రూపొందించింది. తాజాగా ఆమోదించిన కొత్త లబ్ధిదారుల గణాంకాల్ని పౌరసరఫరాల శాఖ సీఎం కార్యాలయానికి పంపించింది.

**కొత్త సభ్యుల జోడింపు..**

కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ జోడించారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో జోడింపుతో పేద కుటుంబాల సభ్యులు భారీ సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులయ్యారు.

**డైనమిక్ కీ రిజిస్టర్‌లోకి..**

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్ని పౌరసరఫరాల శాఖ దశలవారీగా పరిశీలించి ఆమోదిస్తోంది. కలెక్టర్లు.. ఆ తర్వాత పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆమోదించిన దరఖాస్తులను డైనమిక్ కీ రిజిస్టర్(డీకేఆర్)లో నమోదు చేశాక అందులోని సభ్యులు రేషన్ పథకంలో లబ్ధిదారులవుతారు. 14వ తేదీన సీఎం సభకు ముందు 4.76 లక్షల దరఖాస్తుల్ని అందులోని 11.30 లక్షల మంది లబ్ధిదారుల్ని డీకేఆర్‌లో నమోదుచేసి యాక్టివేట్ చేయనున్నట్లు సమాచారం. క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డుల్ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా.. టెండర్ల ప్రక్రియలో ఓ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో ప్రస్తుతానికి పేపర్ రూపంలోనే రేషన్‌కార్డు ఇవ్వనున్నారు.

**6 నెలల్లో 41 లక్షల మందికి ప్రయోజనం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను 2025 నుంచి మంజూరు చేస్తోంది. మే 23 వరకు మంజూరు చేసినవి, తాజాగా ఆమోదం తెలిపినవి కలిపి ఆరు నెలల్లో మొత్తం 41,11,357 మందికి ప్రయోజనం కలగనుంది.

## ఈ నెలంతా వానలే!



-మొదటిపేజీ తరువాయి

కనీసం 6 శాతం అధిక వర్షాలు నమోదవుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ నెలలో రెండోతేదీ నాటికి సాధారణ వర్షపాతంలో 10 శాతం నమోదైనట్టు వాతావరణ శాఖ వివరించింది. ప్రస్తుతం పసిఫిక్ మహాసముద్రంలో న్యూట్రల్ ఎల్‌నినో%–%దక్షిణ ఓసిలేషన్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. సీజన్ ముగిసే వరకు ఇలాంటి పరిస్థితులే ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాల్లో వర్షపాతం తక్కువగా నమోదు కావొచ్చని, కానీ తెలంగాణలో మాత్రం సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని వివరించింది.

**జూన్ నెలలో వర్షాభావ పరిస్థితులు**

రాష్ట్రంలో నైరుతి సీజన్ ప్రారంభ నెలలో వర్షాలు అధికంగా కురుస్తాయి. గత ఐదేళ్లుగా వర్షపాత నమోదును పరిశీలిస్తే సాధారణం కంటే కనీసం 20 శాతం అధిక వర్షాలు నమోదవుతున్నాయి. కానీ ఈ ఏడాది జూన్ నెలలో తీవ్ర నిరాశకు గురి చేసింది. ఈ నెలలో 13.03 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాలి. కానీ నెల ముగిసే వరకు 10.42 సెంటీమీటర్ల వర్షపాతమే నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 20 శాతం తక్కువ వర్షాలు కురిశాయి. గతేడాది గణాంకాలను పరిశీలిస్తే 15.90 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గత ఐదేళ్లలో తొలిసారిగా జూన్ నెలలో లోటు వర్షపాతం నమోదైనట్టు రాష్ట్ర ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

**మూడు రోజులు..ఎల్లో అలర్ట్**

రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. గురువారం వివిధ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, శుక్ర, శనివారాల్లో చాలాచోట్ల మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**ఇచ్చోడలో 6.2 సెంటీమీటర్ల వర్షం**

బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 6.2 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గద్వాల జిల్లా అయిజలో 6.13 సెం.మీ., బజార్‌హత్నూర్‌లో 5.25 సెం.మీ., సరికొండలో 4.1 సెం.మీ., వెంకటాపూర్‌లో 4.05 సెం.మీ. వర్షం కురిసింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 1.96 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 14.0 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 13.8 సెంటీమీటర్ల వర్షం కురిసినట్టు రాష్ట్ర ప్రణాళిక విభాగం తెలిపింది.

# శత్రు భీకర అపాచీలొస్తున్నాయ్

-మొదటిపేజీ తరువాయి



తెప్పిస్తున్న ఈ అధునాతన హెలికాప్టర్లు వచ్చాక వీటిని వాయుసేన దళాలకు అందించనున్నారు. పాకిస్తాన్ సరిహద్దు వెంట కీలక మిషన్‌లలో ఇవి పాలుపంచుకోనున్నాయి. దాదాపు రూ.5,140 కోట్ల ఒప్పందంలో భాగంగా భారత్‌కు అమెరికా ఆరు అపాచీ ఏహెచ్–64ఇ రకం యుద్ధ హెలికాప్టర్లను అందచేయాల్సి ఉంటుంది. 15 నెలల క్రితమే తొలి బ్యాచ్ హెలికాప్టర్లను డెలివరీ చేయాల్సిఉన్నా ఇంతవరకు అది ఆచరణలో సాధ్యంకాలేదు. ఎట్టకేలకు ఈనెలలోనే మూడింటిని అప్పజెప్పనున్నారు. వీటిని వెంటనే పాక్ సరిహద్దులో మోహరించనున్నట్లు తెలుస్తోంది. రవాణాకు సంబంధించిన 2024 మార్చిలోనే కొన్ని హెలికాప్టర్లను అందుకున్నా యుద్ధ హెలికాప్టర్ల అందజేత మాత్రం ఇన్ని నెలలుగా ఆలస్యమైంది. ఇండియన్ ఆర్మీ ఏవియేషన్ కోర్‌కు తొలుత గత మే%–%జూన్‌లో ఇస్తామని అమెరికా ప్రకటించింది. తర్వాత ఈ గడువును పొడిగించింది. తర్వాత డిసెంబర్‌కల్లా ఇస్తామని తెలిపింది. ఆ గడువు కూడా ముగిసింది. ఇక 2025 జూన్‌లో ఇస్తామని ఇటీవల ప్రకటించింది. సరఫరా గొలుసులో అవాంతరాల కారణంగా భారత్‌కు అప్పగింత ఆలస్యమైందని అమెరికా వివరణ ఇచ్చింది. రెండో దఫా మూడు హెలికాప్టర్లను మరుసటి ఏడాదిలో అందజేయనున్నట్లు అమెరికా పేర్కొంది. పశ్చిమ సరిహద్దు వెంట భారత సైనికదళాల ప్రత్యేక ఆపరేషన్లలో నూతన తరం అపాచీ హెలికాప్టర్లు కీలక బాధ్యతలు నెరవేర్చనున్నాయి. వేగం, దాడి, లక్ష్య ఛేధనలో తిరుగులేని సామర్థ్యాలు నూతన హెలికాప్టర్ల సొంతం. కొత్త హెలికాప్టర్ల చేరికతో భారత అమ్ములపొది మరింత శక్తివంతంకానుంది. 2015నాటి ఒప్పందం ప్రకారం ఇప్పటికే 22 అపాచీ హెలికాప్టర్లను భారత వాయుసేన అందుకుంది. వీటికి తోడుగా అత్యంత శక్తివంతమైన, ఎటాక్ హెలికాప్టర్లు అత్యావశ్యకం కావడంతో ఇలా నూతన తరం ఏహెచ్%–%64ఇ కోసం భారత్ అమెరికాకు ఆర్డర్ ఇచ్చింది.

**మెరుపుదాడిలో దిట్ట**

2012లో తయారుచేసిన ఏహెచ్–64డీ బ్లాక్%–%3ని మరింత ఆధునీకరించి ఏహెచ్%–%64ఈ గార్డియన్‌గా రూపాంతరీకరించారు. గంటకు 300 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదు. గరిష్ఠంగా ఏకధాటిగా 500 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. గరిష్ఠంగా 16 హెల్‌ఫైర్ రకం చిన్న క్షిపణులు, 2.75 అంగుళాల వ్యాసముండే 76 రాకెట్లు, వందల బుల్లెట్ల వర్షం కురిపించే 30 ఎంఎం బుల్లెట్ చైన్ ఇందులో అమర్చారు. గరిష్ఠంగా 10,543 కేజీల బరువులను మోసుకెళ్లగలదు. నిమిషానికి 2,800 అడుగుల ఎత్తుకు ఎగరగలదు. గరిష్ఠంగా 20,000 అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు నూతన తరం హెలికాప్టర్‌లో జాయింట్ టాక్టిక్ ఇన్ఫర్మేషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఉంటుంది. అంటే ఒకేసారి నిరాటంకంగా భిన్నరకాల సైనిక వ్యవస్థలతో ఇది అనుసంధానమవుతుంది. అంటే క్షిపణిని ప్రయోగించి మిస్సైల్ లాంచర్, భూస్థిర రాడార్లు, కమాండర్ కంట్రోల్ సెంటర్లు, తోటి హెలికాప్టర్లు, యుద్ధ విమానాలతో ఇది అనుసంధానమై ఉంటుంది. కమ్యూనికేషన్, నావిగేషన్, సెన్సార్, దాడికి సంబంధించి అధునాతన టెక్నాలజీతో దీనిని రూపొందించారు. తాను సేకరించిన డేటాను, శత్రుజాడను రెప్పపాటు కాలంలో సైనిక స్థావరాలు, వ్యవస్థలకు చేరవేసి అప్రమత్తంచేస్తుంది. తనపై దాడికి తెగబడే శత్రు హెలికాప్టర్లు, భూ స్థిర స్థావరాలపై బుల్లెట్ల వర్షం కురిపించగలదు. ఇన్‌ఫ్రారెడ్ లేజర్ సాంకేతికతతో వర్షం వంటి అననుకూల పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని వేగంగా, సులభంగా గుర్తించి దాడి చేయగలదు టీ700%–% జనరల్ ఎలక్ట్రిక్701డీ రకం శక్తివంతమైన ఇంజిన్లు ఇందులో ఉంటాయి. అధునాతన రెక్కల కారణంగా ఇది చాలా వేగంగా నిట్టనిలువుగా గాల్లోకి ఎగరగలదు. అన్ని రకాల డ్రోన్ల నుంచి సీ, డీ, ఎల్, కేయూ బ్యాండ్‌ల ద్వారా వీడియో డేటాను తెప్పించుకుని విశ్లేషించి కమాండ్ సెంటర్‌కు చేరవేయగలదు వీటిలో ఇంధన ట్యాంక్ కూడా పెద్దది. దీంతో ఎక్కువ సేపు శత్రువుతో పోరాడేందుకు ఇది ఎంతో అనువైంది.

# కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు



**ముంబై :** కొన్నేళ్లుగా దేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు సంబంధించి ఉన్న భయాలకు సమాధానం దొరికింది. భారతదేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కరోనా వ్యాక్సిన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలింది. ఎఅఓఖీ, ంఎఎఓూ లు చేసిన కొత్త అధ్యయనంలో ఈ విషయాన్ని తేల్చారు. నివేదిక ప్రకారం, గత నాలుగైదు ఏళ్లుగా ఆకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కారణం కోవిడ్19 వ్యాక్సిన్ కాదు. కానీ ఇప్పటికే ఉన్న అనారోగ్య సమస్యలు, వ్యాధులు, చెడు జీవనశైలి, వంశపారంపర్యంగా తలెత్తిన అనారోగ్య కారణాలు వల్ల మరణాలు సంభవిస్తున్నాయని ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనంలో తేలింది. ఎవరికైనా గుండె సంబంధిత సమస్యలు, షుగర్ లేదా అధిక రక్తపోటు వంటివి ఉంటే, జన్యుపరంగా సమస్యలు ఉన్నా.. వెంటనే చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. కనుక దేశంలో ఇటీవల పెద్దలతో పాటు యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు కోవిడ్19 వ్యాక్సిన్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు. తాజాగా అధ్యయనం ప్రకారం కోవిడ్19 వ్యాక్సిన్ సురక్షితమైనదని. కనుక కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వారు దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. అధ్యయనంలో కరోనా వ్యాక్సిన్‌కు, అకస్మాత్తుగా సంభవించే మరణాలకు మధ్య ఎలాంటి సంబంధం లేదు. చాలా సందర్భాల్లో గతంలో ఉన్న అనారోగ్య సమస్యలు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, వంశపారంపర్య కారణాలు, అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. అదే సమయంలో కోవిడ్19 వ్యాక్సిన్ల వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావం చూపడం చాలా అరుదు. ముఖ్యంగా 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారిలో గుండెపోటుతో అకస్మాత్తుగా సంభవించిన మరణాలను పరిశోధించడానికి రెండు ముఖ్యమైన అధ్యయనాలు నిర్వహించారు. ఈ శాస్త్రీయ అధ్యయనాలలో యువత, మధ్య వయస్కులోనూ అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కోవిడ్ టీకాలు తీసుకోవడం కారణం కాదని తేలింది. గుండెపోటుతో పాటు చెడు జీవనశైలి, ఇప్పటికే ఉన్న వ్యాధులు, మనకు తెలియకుండా పెరిగిన అనారోగ్య సమస్యలు, వంశపారంపర్య సమస్యలు కారణాలు కారణమని పేర్కొన్నాయి. మే నుంచి ఆగస్టు 2023 మధ్య దేశంలోని 19 రాష్ట్రాల్లోని 47 పెద్ద ఆసుపత్రులలో ఎఅఓఖీ ఈ అధ్యయనం నిర్వహించింది. అక్టోబర్ 2021 నుండి మార్చి 2023 మధ్య పూర్తిగా ఆరోగ్యంగా కనిపించిన వ్యక్తులు అకస్మాత్తుగా మరణించిన కేసులను నిపుణులు పరిశీలించారు. ఈ మరణాలకు, కోవిడ్ వ్యాక్సిన్లు తీసుకోవడానికి ఎలాంటి సంబంధం లేదని నివేదిక స్పష్టం చేసింది.ంఎఎఓూ ఢిల్లీ, ఎఅఓఖీ ల రెండో రీసెర్చ్ ఇంకా కొనసాగుతోంది. అకస్మాత్తుగా సంభవించే మరణాలకు గల కారణాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడం ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యం. ప్రారంభ ఫలితాలలో గుండెపోటు (మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్) సర్వసాధారణ కారణమని తేలింది. ఈ మరణాలకు వంశపారంపర్య కారణాలు సైతం కారణమని చాలా సందర్భాల్లో గుర్తించారు. ఇప్పటివరకు ఉన్న గణాంకాల ప్రకారం, గత కొన్నేళ్లతో పోల్చితే అకస్మాత్తుగా సంభవించే మరణాల సంఖ్యలో ఎటువంటి అసాధారణ పెరుగుదల కనిపించలేదు.

# నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి?



**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బుధవారం కొట్టిపారేశారు. ఐదేళ్లపాటు తానే సీఎంగా కొనసాగుతానని, అందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని మీడియాతో అన్నారాయన. అయితే కాసేపటికే ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. "నాకు ఇంకేం ఆప్షన్ ఉంది చెప్పండి. ఆయనకు మద్దతుగా నిలవడం తప్ప.." అంటూ డీకేఎస్ బదులిచ్చారు. "నన్ను సీఎంగా చేయాలని నేరు ఎవరినీ కోరలేదు. నాకు మద్దతుగా మాట్లాడమని ఎవరినీ పురమాయించలేదు. ఆ అవసరం కూడా నాకు లేదు. ఒకరు సీఎం ఉన్నప్పుడు.. ఇలాంటి ప్రకటనలు ఎందుకు?. పార్టీలో నాతో పాటు లక్షల మంది పని చేస్తున్నారు. పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం" అని స్పష్టం చేశారాయన. అంతకుముందు.. సీఎం మార్పు ప్రచారంపై సీఎం సిద్ధరామయ్య కాస్త కటువుగానే స్పందించారు. యస్.. ఐదేళ్లు నేనే సీఎంగా కొనసాగుతా. అందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. మార్పు ఉందని చెప్పడానికి వాళ్లు(బీజేపీ, జేడీఎస్)ఏమైనా కాంగ్రెస్ అధిష్టానమా? అని మీడియాను ఎదురు ప్రశ్నించారాయన. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తర్వాత.. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా, డీకే శివకుమార్ ఉప ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. అయితే అప్పట్లోనే ఇద్దరూ రెండున్నరేళ్ల చొప్పున పదవిని పంచుకుంటారని ప్రచారం జరిగింది. కానీ, ఆ ప్రచారాన్ని ఇద్దరూ తోసిపుచ్చారు. కట్ చేస్తే.. ఈ ఏడాది జూన్ 29వ తేదీన కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్.. 2%–%3 నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు అని వ్యాఖ్యానించడంతో అసలు చర్చ మొదలైంది. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ.. ముఖ్యమంత్రి మార్పుపై నిర్ణయం హైకమాండ్ తీసుకుంటుంది అని బదులిచ్చారు. అయితే.. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ సెటైర్లు వేసింది. పార్టీ అధ్యక్షుడే హైకమాండ్ కాకపోతే మరెవరు?" అని ప్రశ్నించింది. మరోవైపు జేడీఎస్ కూడా ఈ వ్యవహా రంలో కాంగ్రెస్‌ను ఎద్దేవా చేస్తూ సీఎం మార్పు తథ్యమన్నట్లు ప్రకటనలు ఇచ్చింది. ఈ తరుణంలో.. ఇటు సిద్ధరామయ్య, అటు శివకుమార్‌లు ఈ వ్యాఖ్యలను ఖండించారు.

**హుస్సేన్‌కు నోటీసులు ఇస్తాం: డీకేఎస్**

సీఎం మార్పు ప్రచారాన్ని ఖండించిన డీకే శివకుమార్.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్‌కు నోటీసు ఇస్తాం. ఆయన వ్యాఖ్యలపై వివరణ కోరతాం. పార్టీ నియామావళికి అందరూ కట్టుబడి ఉండాలి.. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోకతప్పదు అని డీకే శివకుమార్ హెచ్చరించారు.

## శాంతియుత ప్రపంచమే భారత్ ఆకాంక్ష



**దిల్లీ**

బ్రెజిల్‌లో ఈ నెల 6, 7 తేదీల్లో జరగనున్న 17వ 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సుపై భారత ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతియుతమైన బహుళ ధ్రువ ప్రపంచాన్ని భారత్ ఆకాంక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యానికి కట్టుబడి ఉంటామన్నారు. వ్యవస్థాపక దేశం హోదాలో ఆ కూటమి బలోపేతానికి అన్ని చర్యలను చేపడతామని మోదీ వెల్లడించారు. ఈ సదస్సు సందర్భంగా రియో డి జనీరోలో వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తానన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డసిల్వాతో జరిగే సమావేశంలో వర్ధమాన దేశాల బలోపేతంపై ముఖ్య చర్చ జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన కోసం బుధవారం ఉదయం దిల్లీ నుంచి బయల్దేరారు. తొలుత ఘనా రాజధాని అక్రా చేరుకున్న భారత ప్రధానికి అరుదైన స్వాగతం లభించింది. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహమ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీని ఆత్మీయంగా స్వాగతించడం విశేషం. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం. ఘనా అధ్యక్షుడు జాన్ డ్రమానీ మహమతో ప్రధాని భేటీ అనంతరం రెండు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృత స్థాయి భాగస్వామ్యంగా మార్చాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. మోదీ ఇక్కడి నుంచి గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

## రూ.2,000 కోట్లు దోచేసే కుట్ర



**న్యూఢిల్లీ**

నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులు దోచుకొనే కుట్ర జరిగిందని ఢిల్లీ ప్రత్యేక కోర్టుకు ఈడీ తెలియజేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన ఆస్తులను కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చట్టవిరుద్ధంగా సొంతం చేసుకొనేందుకు ప్రయ త్నించారని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో బుధవారం ప్రత్యేక కోర్టులో విచారణ ప్రారంభమైంది. యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా, రాహల్‌కు 76 శాతం వాటాలున్నట్టు ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు పేర్కొన్నారు. "ఆ సంస్థ ద్వారా ఏజేఎల్‌కు కేవలం రూ.90 కోట్ల రుణమిచ్చి దాన్ని తీర్చడం లేదన్న సాకుతో ఏజేఎల్‌కు చెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను కొట్టేయడానికి కుట్ర చేశారు. యంగ్ ఇండియా స్థాపనే దురుద్దేశపూరితం" అన్నారు. తదుపరి విచారణ గురువారానికి వాయిదా పడింది.

## డాక్టర్లు ఒక నెలరోజులు సామాజిక బాధ్యత

**ముంబై :** వైద్యులు ఏడాదిలో ఒక నెలరోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలని రేవంత్ రెడ్డి కోరారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందన్నారు. హైదరాబాద్ ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్ ను అందుబాటులోకి తెచ్చినం డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆయన హైదరాబాద్, తెలంగాణకు గొప్ప పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు.డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం ఆయనకు పద్మవిభూషణ్ ఇచ్చింది. అయితే ఆయన భారతరత్నకు అర్హులు అని, ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి నా వంతు ప్రయత్నం చేస్తా అని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు.ంఎఉ ఆసుపత్రిలో 66 దేశాల నుంచి పేషంట్స్ ట్రీట్మెంట్ కు వస్తున్నారు.. ఇది గర్వకారణం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామన్న రేవంత్ రెడ్డి.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్ గా ఉంటుందని తెలిపారు.హైదరాబాద్ ను హెల్త్ టూరిజం హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నాం, అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందిసెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకి హెల్త్ ప్రొఫైల్ కార్డుని క్రియేట్ చేస్తాం. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయి. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థ పోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉంటున్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేసే అవకాశం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్ కు ంఎఉ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రపంచదేశాలతో పోటీ పడగలుగుతున్నామని తెలిసేలా చేశాం. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించాం. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో వెళ్తున్నామని తెలంగాణ సీఎం అన్నారు

## విద్యార్థినినీ ట్రాప్ చేసిన లేడీ టీచర్

**ముంబై :** ఒక స్టూడెంట్‌ను లేడీ టీచర్ ట్రాప్ చేసింది. అతడికి ఆందోళన తగ్గించే మందులు ఇచ్చి ఏడాదిగా అత్యాచారానికి పాల్పడింది. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు అతడ్ని ఆరా తీయగా అసలు విషయం చెప్పాడు. దీంతో పేరెంట్స్ ఫిర్యాదుతో ఆ ఉపాధ్యాయురాలిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ప్రముఖ విద్యా సంస్థలో 40 ఏళ్ల లేడీ టీచర్ ఇంగ్లీష్ బోధిస్తున్నది. వివాహిత అయిన ఆ మహిళకు పిల్లలు కూడా ఉన్నారు.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు


తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవర సాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాల లో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతననం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన



షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు.నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో–ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు.ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళా బిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళ పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు. రంగారావు యుముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.

# 63 వసంతాల చిత్రరాజం

తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసి, నాటి, నేటి తరాల సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూరగొన్న అలనాటి చిత్ర రాజం గుండమ్మ కథ. తెలుగు చిత్ర సీమలో క్షణం తీరిక దొరకని అగ్రశ్రేణి నటులతో నిర్మించిన మల్టీ స్టారర్ సినిమా అది. 1962 జూన్ 7న విడుదలై 63 వసంతాలు పూర్తి చేసుకున్న ఆ చిత్రం నిర్మాణం వెనక విశేషాలు ఎన్నో... ఎన్నెన్నో... ఎన్టీఆర్, ఏఎన్నార్ లాంటి హీరోలు ఉన్నా, ”గుండమ్మ కథ” అని సూర్యకాంతం పాత్ర పేరుమీద సినిమా పేరు పెట్టడమే గొప్ప వైవిధ్యం. జానపద బ్రహ్మగా పేరొందిన విఠలాచార్య కన్నడంలో “మనె తుంబిద హెణ్ణు” పేరిట కుటుంబ కథాచిత్రాన్ని ముందుగా తీశారు. నిర్మాత అయిన విఠలాచార్య, చిత్ర నిర్మాణానికి వాహినీ స్టూడియోస్ అధినేత బి.నాగిరెడ్డి సహకారం తీసుకున్నారు. ఆ కృతజ్ఞతతో నాగిరెడ్డి అడగగానే సినిమా హక్కులను విఠలాచార్య ఆయనకి ఇచ్చేశారు.. అయితే ఇందులో గుండమ్మ కుటుంబ వ్యవహారాలు నాటకీయంగా సాగుతూ, నాగిరెడ్డికి తమాషాగా అనిపించాయి. దాంతో విజయా ప్రొడక్షన్స్ చరిత్రలోనే “తొలిసారి ఓ రీమేక్” చేసేందుకు సిద్ధపడ్డారు. కథలో చిన్న చిన్న మార్పులు చేసి డి.వి.నరసరాజుతో ట్రీట్మెంట్, మాటలు రాయించారు నాగిరెడ్డి. సినిమాకు దర్శకునిగా నాగిరెడ్డి సోదరుడు బి.ఎన్.రెడ్డిని అనుకున్నారు. అయితే బి.ఎన్.రెడ్డి కళాత్మక చిత్రాల తరహా దర్శకుడు కావడమూ, ఇది ఆయన తరహా సినిమా కాకపోవడంతో పాటు బి.ఎన్.రెడ్డి లాంటి అగ్ర దర్శకుడు ఓ రీమేక్ సినిమా చేస్తే బాగుండ దన్న ఆలోచనతో, నాగిరెడ్డే ఇతర దర్శకునితో చేద్దామని నిర్ణయించు కున్నారు. పి.పుల్లయ్య దర్శకత్వం వహిస్తే బావుంటుందని, ఆయనకు నరసరాజు సిద్ధం చేసిన డైలాగ్ వెర్షన్ పంపారు. అది చదివిన పుల్లయ్య ఈ కథ, ట్రీట్మెంట్ నాకు నచ్చలేదు అని ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దాంతో సినిమా నిర్మాణం మళ్ళీ వెనుక బడింది. ఈ స్క్రిప్ట్ తన సన్నిహితుడు, సహ నిర్మాత, రచయిత అయిన చక్రపాణికి ఇచ్చారు నాగిరెడ్డి. అయితే చక్రపాణికి గుండమ్మ కుటుంబ వ్యవహారాలు, ఆ పాత్రలు బాగా నచ్చిన నాగిరెడ్డి మాత్రం ఎలాగైనా సినిమా తీయాల్సిందేనన్న పట్టుదలతో ఉండిరి. ఇక చక్రపాణి మొత్తం స్క్రిప్టును తిరగరాసే పనిలో, “విలియం షేక్స్పియర్ రాసిన ద టేమింగ్ ఆఫ్ ద ష్రూ” నాటకంలో కథానాయికల పాత్రలను, వారి స్వభావాలను ఆధారం చేసుకుని కథను తిరగ రాశారు.సినిమాకు దర్శకునిగా చివరకు కమలాకర కామేశ్వరరావుని ఎంచుకున్నారు నాగిరెడ్డి. తర్వాత చక్రపాణి తిరగ రాసిన కథకు ట్రీట్మెంట్, సీనిక్ ఆర్డర్ కోసం



చక్రపాణితో, కమలాకర కామేశ్వరరావు, డి.వి.నరసరాజు కథా పర చర్చలు జరిపారు. ఆ చర్చల్లో భాగంగా అప్పటివరకూ ఉన్న గుండమ్మ భర్త పాత్రను తొలగించి, గుండమ్మను వితంతువుగా చూపిద్దామని చక్రపాణి నిర్ణయించారు. మిగతా గుండమ్మ కుటుంబాన్నంతా యధాతథంగా వాడుకున్నారు. సినిమా అనుకున్ననాడే గుండమ్మ పాత్రకు సూర్యకాంతం అయితేనే సరిపోతారని భావించారు. గుండమ్మ నిజానికి తెలుగుపేరు కాదు కన్నడ పేరు. కన్నడంలోని ఈ సినిమా మాతృకలో ఓ పాత్ర పేరు గుండమ్మ. కథను తిరగరాసే క్రమంలో ఆ గుండమ్మ పాత్రను ప్రధానపాత్రగా చేసుకుని, అదే పేరు పెట్టాలని నిర్ణయించారు చక్రపాణి. , “ఇందులో ఏముంది, పెడితే అదే తెలుగు పేరు అవుతుంది” అని గుండమ్మ అన్న పేరే ఖాయం చేశారు. సినిమాలో నటించిన ఇద్దరు కథానాయకులు ఎన్టీఆర్, ఏఎన్నార్ అప్పటికే తెలుగు సినిమా పరిశ్రమలో టాప్ హీరోలు. సినిమా విడుదల సమయంలో టైటిల్స్ లో ఎవరి పేరు ముందు వేయాలి, ఎవరిది తర్వాత వేయాలి వంటి సందేహాలు వచ్చాయి. అయితే పరిష్కార మార్గంగా అసలు తెరపై పేర్లే వేయకుండా ఫోటోలు చూపించాలని నిర్ణయించు కున్నారు. మొదట ఎన్టీ రామారావు, నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్వీ రంగారావుల ఫోటోలు ఒకేసారి తెరపై వేసి, తర్వాత ఒకేసారి సూర్యకాంతం, ఛాయాదేవి, రమణారెడ్డి, హరనాథ్, ఎల్.విజయలక్ష్మిల ఫోటోలు వేశారు. సినిమాలో ముఖ్యపాత్రలు వేసిన ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, ఎస్.వి. రంగారావు, సూర్యకాంతం తదితరులు పరిశ్రమలో చాలా బిజీ ఆర్టిస్టులు. వీళ్ళందరిపై ఒకేసారి షూటింగ్ చేయాలంటే వాళ్ళ డేట్స్ కలిసేవి కాదు. విజయా వారికి చెందిన వాహినీ స్టూడియోలో గుండమ్మ ఇంటి సెట్ వేసి ఉంచారు. రోజూ ఉదయం చక్రపాణి ఆఫీసుకు వెళ్లి, రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్వీఆర్ మొదలైన నటులకు ఫోన్ చేసేవారు. ఫోన్లో ఆరోజు వాళ్ళ షెడ్యూల్ ఏమిటో కనుక్కునే వారు. వచ్చిన వాళ్ళలో స్క్రిప్ట్ ని బట్టి వాళ్ళ మధ్య కాంబినేషన్ సీన్లు చూసుకుని షూటింగ్ చేసేవారు. సినిమాలో “కోలో కోలోయన్న” పాట ఎన్టీఆర్ – సావిత్రి, ఏఎన్నార్ – జమున జంటలు పక్కపక్కనే ఉండి పాడుకుంటున్నట్టు చూపించారు. కానీ నలుగురు ఒకేసారి కలిసి చేయనే లేదు. ఎవరికి ఎప్పుడు ఖాళీవుంటే వారితో అప్పుడు పాటను తీసేశారు. ఎడిటింగ్ లో ఆ తేడాలు తెలియ కుండా బహు జాగ్రత్తపడ్డారు.సినిమా విడుదలకు ఇంకా పదిరోజుల సమయం ఉందనగానే, ఎల్వీ ప్రసాద్ ఇంట్లో జరిగిన పెళ్ళి వేడుకల్లో గుండమ్మ కథ సినిమాను ప్రదర్శించగా సినీ రంగ ప్రముఖులు పలువురు విమర్శనాస్త్రాలు సంధించారు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి, జమున, ఎస్.వి.రంగారావు, సూర్యకాంతం, ఛాయాదేవి , రమణారెడ్డి , హేమలత , హరనాథ్ , ఎల్ విజయలక్ష్మి , ముక్కామల, ఋష్యేంద్ర మణి, రాజనాల తదితర అగ్ర నేతల మేలు కలయిక కూర్పుతో, గుండమ్మకథ సినిమా జూన్ 7, 1962న రాష్ట్ర వ్యాప్తంగా విడుదలై హౌస్ ఫుల్ కలెక్షన్లతో నడిచి సదరు విమర్శలను త్రిప్పి కొట్టి, రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే.ఎంత హాయి ఈ రేయి, ఎంత మధుర మీ హాయిబీ కోలోకోలో యన్నకోలో నాసామి కోమ్మలిద్దరు మాంచిజోడుబీ ప్రేమయాత్రలకు బృందావనము నందనవనము ఏలనోబీ మౌనముగా నీ మనసు పాడిన వేణుగానమును వింటిలేబీ లేచింది నిద్ర లేచింది మహిళాలోకం దద్దరిల్లింది పురుష ప్రపంచంబీ వేషము మార్చెనూ భాషను మార్చెను మోసము నేర్చెను అసలు తానే మారెనుబీ సన్నగవీచే చల్లగాలికి కనులు మూసినా కలలాయేబీ అలిగిన వేళనే చూడాలి గోకుల కృష్ణుని అందాలూ లాంటి పాటలు చిరస్థాయిగా నిలిచాయి.

# రహదారి భద్రతకు 'ఏఐ' సాయం

దేశంలో రోడ్డు ప్రమాదాలు రానురాను విపరీతంగా పెరుగుతున్నాయి. 2023 లో దాదాపు 1.73 లక్షల మంది ప్రాణాలు కోల్పోగా, 2024లో 4.8 లక్షల మంది కన్నా ఎక్కువ మంది చనిపోయారు. అంటే 2023 కన్నా 4.2 శాతం ఎక్కువ. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు వంతున రోజుకు 474 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితుల్లో ఐదో వంతు మంది పాదచారులు కాగా, టూవీలర్లు నడిపేవారు, ముఖ్యంగా హెల్మెట్ ధరించని వారు 44 శాతం వరకు ఉన్నారు. ఎక్కువగా మనుషలను చంపుతున్నది ఓవర్ స్పీడే. మరణాల్లో రెండింట మూడొంతులు ఓవర్‌స్పీడ్ వల్లనే జరుగుతున్నాయి. ఇది మేలుకోవలసిన హెచ్చరిక. ఈ ధోరణిని అరికట్టడానికి కృత్రిమ మేధ (ఎఐ) వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలు ఉపయోగపడతాయని అధ్యయనాల్లో తేలింది. పుణె వంటి నగరాల్లో ప్రజా రవాణా వ్యవస్థలు స్మార్ట్ కెమెరాలను వినియోగించడం ప్రారంభించాయి. డ్రైవర్లు మగతగా ఉన్నారా? పరధ్యానంలో ఉన్నారా? సిగ్నల్స్‌ను దాటుకుని స్పీడ్‌గా వెళ్తున్నారా? ఇలాంటి అపసవ్య విధానాలను ఈ స్మార్ట్ కెమెరాలు పట్టేస్తాయి. కెమెరాల నుంచి, స్టీరింగ్ నమూనాల నుంచి బ్రేకుల ఒత్తిడినుంచి డేటా సేకరిస్తారు. అలాగే డ్రైవర్ ఎన్నిసార్లు కనురెప్పలు మూస్తూ తెరుస్తూ ఉన్నాడో, తరచుగా వాహనం ఎన్నిసార్లు అదుపు తప్పిందో, రెడ్‌లైట్ సిగ్నల్ వద్ద డ్రైవర్ ఎలా ప్రమాదకరంగా ప్రవరిస్తున్నాడో తెలిసిపోతుంది. అలాంటి సమయాల్లో హెచ్చరికలు వస్తాయి. కొన్ని సార్లు కీచుమని శబ్దం రూపంలోనూ, మరికొన్ని సార్లు స్టీరింగ్ వీల్ ప్రకంపించడం ద్వారాను హెచ్చరికలు వస్తుంటాయి. డ్రైవర్ల జీవితం ఎక్కువగా రోడ్లపైనే సాగుతుంది. ఎఐ వ్యవస్థ డ్రైవింగ్ అవర్స్‌ను ట్రాక్ చేయడమే కాదు, వారు స్మార్ట్‌గా డ్రైవ్ చేయడానికి సహాయపడుతుంది. ఎప్పుడు కళ్లు మత్తుతో పడినా లేదా సిగ్నల్స్‌కు స్పందించే సమయం జారిపోయినా విపత్తును పసిగట్టి తక్షణం విశ్రాంతి తీసుకోవాలని డ్రైవర్‌లకు హెచ్చరిస్తుంది. ఓవర్ స్పీడ్‌తో వాహనం వెళ్తున్నప్పుడు స్వయం చాలకంగా నియంత్రించడం, ముందున్న వాహనానికి ఈ వాహనానికి మధ్య దూరాన్ని గమనించి అవసరాన్ని బట్టి వేగాన్ని తగ్గించడం లేదా పెంచడం చేస్తుంది. డ్రైవర్లు ఒత్తిడికి గురికాకుండా సౌకర్యవంతంగా ఉండే వరకు ఏకాగ్రతను పెంచుతుంది. అయితే ఇక్కడ కీలకమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎఐ ఆధారిత డ్రైవింగ్ వ్యవస్థ విఫలమైతే ఎవరు బాధ్యత వహిస్తారు? డ్రైవర్లా లేక సాంకేతిక గణాంకాలా? ఈ ఆటోమేషన్‌పై ఆధారపడడం పెరిగితే డ్రైవర్లకు అవగాహన, సహజమైన ప్రతిస్పందన సామర్థం తగ్గిపోతాయా? ఇవన్నీ మున్ముందు జాగ్రత్తగా క్రమాంకనం చేయవలసి ఉంది. కృత్రిమ మేధ వ్యవస్థలకు వాతావరణ మార్పులు, నిలకడ లేని మానవ ప్రవర్తన, అస్థిరమైన మౌలిక సదుపాయాలు వంటి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. వీటి నమూనాలు నియంత్రిత అమరికల్లో బాగానే పనిచేస్తాయి. కానీ అస్తవ్యస్తమైన ట్రాఫిక్ జామ్‌లోకి ప్రవేశించినా లేదా గ్రామీణ రహదారుల్లో వెలుతురు సరిగ్గా లేకపోయినా వాటి పనితీరు సరిగ్గా ఉండదు. అమెరికా, జర్మనీ వంటి దేశాల్లో ఎఐ డేటా ఆధారిత పర్యవేక్షక వ్యవస్థలను ప్రయోగాత్మకంగా వాణిజ్య నౌకల్లో వినియోగించగా, నౌకలు ఢీకొనే ప్రమాదాలు 30 శాతం వరకు తగ్గాయని తేలింది. అదే విధంగా భారత దేశంలో బస్సుల్లో డ్రైవర్లకు సహాయక హెచ్చరికల పైలట్ ప్రణాళికలను కొన్ని చోట్ల అమలు చేయగా, ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని తేలింది. రవాణా వ్యవస్థలో కృత్రిమ మేధ సహాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం ఏమంత కష్టం కాదు. ఇదిలా ఉండగా కృత్రిమమేధ సాయంతో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఢిల్లీ గురుగ్రామ్ ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేపై అందుబాటులోకి కేంద్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తీసుకు రావడం చెప్పుకోదగిన విశేషం. దీంతో దేశంలోనే మొట్టమొదటి ఎఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపుపొందింది. ట్రాఫిక్‌ను పర్యవేక్షించడం, ప్రమాదాలను గుర్తించి హెచ్చరించడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఈ రహదారిపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు టక్కున పట్టేస్తాయి. ఒకే టూవీలర్‌పై ముగ్గురు ప్రయాణించడం, ఓవర్ స్పీడ్ తదితర 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను ఈ ఎటిఎంఎస్ వ్యవస్థ పట్టుకుంటుంది. దీనికి ఎన్‌ఐసి ఇ చలానా పోర్టల్‌ను కూడా అనుసంధానం చేశారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే పోలీసుల2కు సమాచారం వెంటనే అందుతుంది. ఈ ఎటిఎంఎస్‌లో ఐదు రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మోనిటరింగ్, ప్రమాదాల వీడియో చిత్రీకరణ, వాహన వేగం, వివిధ సందేశాలతో కూడిన సైన్‌బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఇమిడి ఉంటాయి. ఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక , జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడినా, రహదారిపై అడ్డంకులు ఉన్నా, రహదారుల్లోకి జంతువులు ప్రవేశించి స్వైరవిహారం చేసినా, సంబంధిత సిబ్బందిని ఈ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. ఈ ప్రక్రియను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయడానికి కేంద్రం మోచిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే రహదారులపై ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయి. అలాగే రహదార్లు ఆధునిక సాంకేతికతను సంతరించుకుంటాయి.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి మాదిగ పల్లెల్లో ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి

**చౌటుప్పల్, జూలై 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రవణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ పేరు పక్కన మాదిగ అని రాసి మాదిగల తో పాటు సబ్బండ పీడిత కులాల ఆత్మగౌరవ పతాక గా నిలిచిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు గా ఎస్సీ రిజర్వేషన్ లను జనాభా ప్రాతిపధిక న పంచాలని ఉద్యమించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కు చట్టభద్దత సాధించి కోట్లాది మాదిగల, ఉపకులాల జీవితాల్లో వెలుగులు విరాజిమ్మే ఫలితాలు ఇచ్చే గొప్ప భవిష్యత్ ను ప్రసాధించాడని అన్నారు. వర్గీకరణ కోసం ఉద్యమిస్తూనే ఆరోగ్యశ్రీ సాధనలో, పెన్షన్ పెంపు పోరాటల్లో, సబ్బండ కులాల కు హక్కుల సాధన పోరాటాలకు దిక్సుచిగా నిలిచాడని భారత ప్రభుత్వం కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డు తో సత్కరించిందని అన్నారు అలాగే ఈనెల 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి మాదిగ పల్లెలో పండుగ వాతావరణలాగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్




బోయ వెంకట్, బోయ సంపత్, బోయ అరవింద్,తూర్పింటి వంశీ,బోయ వంశీ, అఖిల్, ప్రకాష్,బోయ సృజన్, ఆకాష్, బర్కం అభిలాష్, బర్రె సంపత్, తదితరులు పాల్గొన్నారు

# సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు

## – సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

**భువనగిరి, జూలై 02( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. బుధవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు.ఇప్పకైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు, గాయపడి పనిచేయని వారికి యాబై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు. నీరులేక పోవడం వల్లనే




ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

# ఇస్రాయెల్, పాలస్తీనా దేవుని కొరకు జరిగే యుద్ధంలో దేవుడెక్కడ!

**సంస్థాన్ నారాయణపురం, జూలై 02( ప్రభాత సూర్య):** తల్లి ఒడిలో కథలు వినాల్సిన చోట బాంబుల శబ్దాలు పాటలుగా వినిపిస్తున్నాయి. శాంతి కావాలన్నా పాలస్తీనా ప్రజలకు బైబిల్,ఖురాన్ పుస్తకాల్లో చోటే లేకుండాపోయింది. మా కన్నీటికి మూలాలు పాలన సూత్రాల్లో ఉన్నాయా, మత గ్రంథాల్లో ఉన్నాయా ఎప్పటికైనా తెలిసేనా ? పసిపిల్లలకు వారి శత్రువు ఎవరో తెలియదు వారు చేసిన పాపమేమిటో అసలే తెలియదు మతం మూడత్వం నాయకుల మూలంగా ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. పాలస్తీనా నేల మట్టిలో మానవ విలువలు మాయమయ్యాయి. ఇజ్రాయిల్ మతోన్మాధ నియంత పోకడలతో లాభాల కోసం ఆయుధాలను తయారుచేసిన అమెరికోని పాపమే ఈ యుద్ధం. ప్రపంచ శాంతి అనేది సామ్రాజ్యవాద దేశాల మాయాజాల పదాలు. ఎందుకు ఒక మతం అంత క్రూరంగా మరొక మతాన్ని అణచివేస్తుంది.! ఇస్రాయెల్ దురాంకారంతో బాంబులు వేస్తున్నది పాలస్తీనా ప్రజల పైన కాదు,, తమ ఆయుధాల బలం ప్రపంచ దేశాలకు చాటి చెప్పడానికి. ప్రపంచపు రేపటి పిల్లలు చదవాల్సిన పాఠాలు, మత అహంకారంతో ఆధిపత్యపు దేశాలు చేసే యుద్ధాల చరిత్ర. రేపటి ప్రపంచపు పౌరుల చదువులో లెక్కల పుస్తకాలుండవు, యుద్ధాలలో తమ వారిని కోల్పోయిన శవాలతో రాత్రులు గడిపిన రోజుల లెక్కలే ఉంటాయి. దేవుడున్నంత వరకు, సరుకుల సమాజం ఉన్నంత వరకు,డబ్బు చలామణిలో ఉన్నంతవరకు,పోలీసు వ్యవస్థ రద్దేయ్యే వరకు దేశాల మధ్య సరిహద్దులు ఉన్నంత వరకు అణిచివేతలుంటాయి. ఇస్రాయెల్, పాలస్తీనా దేవుని కొరకు జరిగే యుద్ధంలో దేవుడెక్కడ,దేవుడెక్కడ.! దేవుడు ఎంతటి ప్రమాదకారి.! దేవుడు ఎంతటి ప్రమాదకారి.!

గుండమల్ల సత్యనారాయణ
8919998619



## సిఎంఆర్ చెక్కులు పంపిణీ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్




**రామడుగు, జూలై 02( ప్రభాత సూర్య):** రామడుగు మండలం అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ, జవ్వాజి హరీష్ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ,కోల రమేష్,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను, మైనారిటీ సెల్ ఆసిఫ్,తడగొండ హనుమంతు, డైరెక్టర్స్ స్వామి, బత్తిని అజయ్ గౌడ్, పొన్నాల సాయి కృష్ణ,రవీందర్,లక్ష్మణ్, వేణు, మనీష్, కనకయ్య, బాబు,వర్ధన్,రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు పేద కుటుంబాలకు తోడునీడగా

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో-కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణపూరం, జూలై 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు దికొండ మమత- కృష్ణయ్య నూతన గృహానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద కుటుంబాలకు తోడునీడగా నిలిచిందని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి ఇవ్వటమే కాంగ్రెస్ లక్ష్యమని ప్రజాపాలనలో ప్రతి పేదవాడు అభివృద్ధి చెందటమే రాజన్న ఆశయం అని అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ప్రజా పాలనలో సముచిత న్యాయం జరుగుతున్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ, రాస మల్ల యాదయ్య, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి రత్తి పెల్లి యాదయ్య, చిలువేరు నరసింహ, రాచకొండ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ ఎండి ముస్తఫా ఖాన్, భూపని బలరాం, చిలువేరు ( పాల) అంజయ్య, చిలువేరు శంకర్, ఎండి యూసుఫ్ ఖాన్, అంతటి స్వామి, రేవనపల్లి గోపాల్, మద్ది గాలయ్య మహేశ్వరం విగ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల, జూలై 02( ప్రభాత సూర్య) :** నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం రోజున వెలిమినేడు ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సభ్యుడైనటువంటి సుర్కంటి ప్రతాపరెడ్డికి యూనియన్ సభ్యులందరూ కలిసి తమ వంతుగా 1,22,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అతని సతీమణికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలే పురేందర్‌ని పరామర్శ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణ పూరం, జూలై 02(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏలె పురేందర్ తల్లి ఏలే అంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, సూర్య పెల్లి సుందరయ్య, చిలువేరు అంజయ్య, భూపని బలరాం, రేవన పెల్లి గోపాల్, గంజి రాములు, ఏలే ఉమా శంకర్, సూరపల్లి భాను, ఏలే సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఎంపి రఘునందన్ రావుని పరామర్శించిన డాక్టర్ చినుకని శివప్రసాద్



**హైదరాబాద్, జూలై 02( ప్రభాత సూర్య):** సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స పొందుతున్న మెదక్ ఎంపి రఘునందన్ రావు ని పరామర్శించిన తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్. రఘునందన్ రావు ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారు త్వరగా కోలుకోవాలని హోమియో పతి మందులు ఇవ్వడం జరిగింది. వారితో పాటు తోకల శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ పౌరులపై అమెరికా దుర్మార్గపు చర్యను ఖండించాలి

కేంద్ర ప్రభుత్వం విధానాల పైన ఉద్యమించాలి

ఏఐవైఎఫ్ నల్గొండ అధ్యక్షుడు బూడిద సురేష్




**ప్రభాత సూర్య మర్రిగూడ::** దేశ ప్రయోజనాలను ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ విధానాలపై ఉద్యమించాలని భారతీయులపై అమెరికాను దుర్మార్గ చర్యలు ఆపాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజు అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడి చేయాలని చలో అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న అఖిలభారత యువజన సమైక్య నల్గొండ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ గారిని ముందస్తు మర్రిగూడ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరమని దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సర్వత్వాన్ని ప్రతిష్టలు నష్టపరిచే చర్యను దేశ ప్రజలు తిప్పికొట్టున్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడానికి అభ్యంతరం చెప్పడంతో నరేంద్ర మోడీ విఫలం అవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని అమెరికా బహిర్గతం చేసిన మోడీ మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు దేశ ప్రజల రక్షణకు అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని వెళ్తున్న మమ్మల్ని అరెస్టు చేయడం నీతిమాలిన చర్యని ఈ సందర్భంగా అన్నారు

## డ్రైనేజీ మ్యానుహోల్ మూతను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలి

భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు ఏర్వ సరిత మహేష్ నేత





**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డులో ఉన్న రాంచరణ్ ఆయిల్ మిల్ ప్రధాన రహదారి వద్ద డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత లేకపోవడం, చెత్తతో నిండిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు ఏర్వ సరిత మహేష్ నేత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ.. ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులే తాత్కాలికంగా ఒక కర్రను ఏర్పాటు చేశారన్నారు. మ్యాన్‌హోల్ పూర్తిగా చెత్తాచెదారంతో మూసుకుపోవడం వల్ల డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతోందని, దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణమే మ్యాన్‌హోల్‌కు మూత ఏర్పాటు చేసి, చెత్తను తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. కావున అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయాలని ఆమె అధికారులను కోరారు.

# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం .
# సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ .

**మద్దూర్ :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లో రద్దు చేయాలని కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఉన్నదని ఈ సమ్మెలో ఆశ కార్యకర్తలందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బల్ రామ్ పిలుపునిచ్చారు. బుదవారం రోజు మద్దూరు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఆశా కార్యకర్తలతో కలిసి వైద్యాధికారి డాక్టర్ గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు ఆశాలకు ఫిక్స్ వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, పారితోషికం రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఆశా కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ఆశ వర్కర్లకు ఓకే పని పరిస్థితులను కల్పించాలన్నారు. జాబ్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. వేతనంతో కూడుకున్న ప్రసూతి సెలవులు అమలు చేయాలన్నారు . విధి నిర్వహణలో ఉన్న ఆశా కార్యకర్తలకు స్కూటర్ ఇవ్వాలని స్కూటర్కు పెట్రోల్ చార్జీలు



అంది ఇవ్వాలని డిమాండ్ చేశారు .సిఐటియు మద్దూరు మండల నాయకులు మహమ్మద్ ఆలీ మాట్లారు .

సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఆశ యూనియన్ మద్దూరు మండల కమిటీ అధ్యక్షులు అమృతమ్మ,యాదమ్మ, మహేంద్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా
# ఉద్ధరించిందేమీ లేదు

-తెలంగాణా రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో భ్రష్టుపట్టించారు

-ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించిందేమీ లేదని తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో భ్రష్టుపట్టించినారని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లాఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు అన్నారు.నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉందన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత ఇంత తొందరగా బ్రష్టు పట్టిన ప్రభుత్వం తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం. ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వ్యవహరిస్తున్న ఈ జిల్లాకి వారు ఉద్ధరించింది కూడా ఏమి లేదన్నారు.కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత భక్త రామదాసు ప్రాజెక్ట్ ను రికార్డు టైమ్ లో మొదటగా పూర్తి చేశారు. 67లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని సీతా రామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభించి 90% పనులు పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు కావలసిన నిధులు సమకూర్చి సత్వరమే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి ఖమ్మం జిల్లా రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.గ్రామాలలో సర్పంచులు లేరు పారిశుధ్యం



పడకేసింది. వర్షా కాలంలో ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడకుండా కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని మరియు నిధులు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.ఈ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఏదో యొక్క బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ గొడవ పెడితే కానీ కేబినెట్ మినిట్స్ ఇస్తామని ఒప్పుకున్నారు. మీడియా ముసుగులో కొంతమంది తెలంగాణ వ్యతిరేకులు కేసీఆర్ కుటుంబం పై పిచ్చి రాతలు రాస్తున్నారు. కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పిచ్చి పిచ్చి థంబ్నైల్స్ పెడుతూ విష ప్రచారం చేస్తున్న మీడియా ఒళ్ళు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలని హెచ్చరిస్తున్నాను. మీ టీఆర్పీ ల కోసం ఇటువంటి పిచ్చి వేషాలు వేస్తే, మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు.ఈ మీడియా సమావేశంలో నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మండల నాయకులు నంబూరు సత్యనారాయణ కోటి సైదిరెడ్డి కోటి శ్రీనివాసరావు మరికంటి రేణుబాబు అనగాని నరసింహారావు వాజిద్ ఎలమంద తదితర నాయకులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహ కల్పలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజీవ్ గృహ కల్పలో పింక్ క్వార్టర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సుదీర్ఘంగా ప్రజలకు మంచినీరు అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి, నూతన వాటర్ పైప్ లైన్ కనెక్షన్ మంజూరు చేసి వేయించడం జరిగిందన్నారు. పైన అపార్ట్మెంట్స్ కు మంచినీరు అందే విధంగా తదితర అంశాల గురించి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించేంత వరకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డ్ సొసైటీ సంబంధించి ఆఫీసర్లతో చర్చించి మరొకసారి ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందే విధంగా కృషి చేస్తానని కార్పొరేటర్ తెలియజేశారు. ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కరించాలని అధికారులను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికే జనార్ధన్, తలారి చిన్న, బబ్లూ, మోహన్ రెడ్డి, అంజమ్మ, అడికే శివ, రాజేష్, సచిన్, ఎన్ను శంకర్ రెడ్డి, జలమండలి డీజీఎం రేణుక, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ భాను, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం

గండిపేట్ మండల విద్యాధికారి విజయకుమార్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కిస్మత్ పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం సంతృప్తిగా ఉందని గండిపేట్ మండల విద్యాధికారి విజయకుమార్ అన్నారు. కేజీబీవీలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో స్పెషల్ ఆఫీసర్ సుజాతను విజయ కుమార్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన ఉంటుందని, విద్యార్థులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, సునీల్ కుమార్, ఉపాధ్యాయులు మంగ్యా నాయక్, రత్నారెడ్డి, శివరాం, మాజీద్, మంజుల, ఇందిరా, యశోద, అమృత, అలివేలు, సుదర్శన్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

కక్ష సాధింపు చర్యలకు పాల్పడే నైజం నీది.. మీ టిఆర్ఎస్‌ది
కక్ష సాధింపు చర్యలకు పాల్పడి గతంలో రాజగోపాల్ రెడ్డి గారి అభిమానుల ఉద్యోగాలు తీయించిన చరిత్ర మీది
ఇదే తోకల వెంకన్న దంపతులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని గతంలో ప్రెస్ మీట్ పెట్టారు
గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి అక్రమంగా భవనం నిర్మిస్తే కోర్టు ఆదేశాల మేరకు అధికారులు భవనాన్ని తొలగించారు..
ఆ విషయాన్ని తెలుసుకోకుండా అవాకులు చవాకులు పేలుతున్నారు
అవినీతి అక్రమాల విషయంలో ఎవరైనా ఒకటే.. బీసీ కార్డు వేసుకొని బదనాం చేస్తున్నావ్.. ఆరోజు బీసీ బిడ్డ అయిన నిన్నే మున్సిపల్ పీఠంపై కూర్చోబెట్టిన విషయాన్ని మరవద్దు
ఎక్కడా లేని విధంగా మునుగోడు నియోజకవర్గంలో మండల అధ్యక్షులుగా, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా, వివిధ ముఖ్య పదవుల్లో ఎక్కువ శాతం బీసీలే ఉన్నారు
కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను వేధించిన హీన చరిత్ర మీది.. మీ ప్రభుత్వంలో పనులు చేసి దగా పడ్డ కాంట్రాక్టర్లకు బిల్లులు ఇప్పించి అభివృద్ధి చేస్తున్న ఘన చరిత్ర రాజగోపాల్ రెడ్డి ది





**చండూరు, జూలై 02( ప్రభాత సూర్య):**గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల వెంకన్న గ్రామకంఠం భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మించిన భవనాన్ని కోర్టు ఆదేశాల మేరకు అధికారులు తొలగించడంతో దానిని రాజకీయం చేస్తూ ఈరోజు చండూరు పట్టణంలో ఒక హైడ్రామా సృష్టించి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గట్టి కౌంటర్ ఇచ్చారు చండూరు మండల చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు... కక్ష సాధింపు చర్యకు పాల్పడే చరిత్ర టిఆర్ఎస్ది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంటసత్యం.. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేవలం రాజగోపాల్ రెడ్డి అభిమానిని అని తన ఉద్యోగం తీసేసారని కానీ ఏరోజు కూడా మీరు కచ్చితంగా మీరు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మేము చెప్పలేదని అన్నారు.. ఈ రోడ్లన్ని మేము అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేయించి తీసుకొచ్చినవేనని గొప్పలు చెప్పుకుంటున్న కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇదే రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డి కి బిల్లులు ఇవ్వలేని స్థితికి తీసుకొచ్చారని.. రాజగోపాల్ రెడ్డి వచ్చాక టిఆర్ఎస్ కు చెందిన మనిషి అయి న కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డికి సుమారు 15 కోట్ల బిల్లులు ఇప్పించి అభివృద్ధిని ఆగకుండా ముందుకు తీసుకెళ్తున్నాడని అన్నారు చండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకన్న.. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న భవనాన్ని కోర్టు ఆదేశాల మేరకు అధికారులు తొలగిస్తే బీసీని కాబట్టే నా పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ చైర్మన్ తోకల వెంకన్న అనడం విడ్డూరంగా ఉందన్నారు చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓంకారం..ఇదే బీసీ వర్గానికి చెందిన నిన్ను ఆరోజు మున్సిపల్ చైర్మన్ ను చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డి దేనన్నారు.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మునుగోడు నియోజకవర్గం లో మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు వివిధ ముఖ్య పదవులు ఎక్కువ శాతం బీసీలకు కేటాయించిన ఘనత రాజగోపాల్ రెడ్డి దన్నారు. రాజగోపాల్ రెడ్డి దమ్ముంటే రా చూసుకుందాం అని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అంటున్నారని.. నీకు సమాధానం చెప్పడానికి రాజగోపాల్ రెడ్డి అవసరం లేదు.. మేము చాలు సమాధానం చెప్పడానికి అని అన్నారు చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్.. రాజగోపాల్ రెడ్డి పేరు పలికే అర్హత కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి లేదన్నారు.. మేము నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాలు పడితే టిఆర్ఎస్ నాయకులు ఒక్కరు కూడా నియోజకవర్గంలో తిరగలేరని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంటసత్యం, చండూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకన్న, చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్, చండూరు మండల అధ్యక్షుడు ఓంకారం పాల్గొన్నారు...

# జై బాపు, జై భీమ్, జై సంవిధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్**



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** జై బాపు, జై భీమ్, జై సంవిధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూలై 4న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమ్మేళనం ఎంతో ప్రాధాన్యత కలిగిందిగా పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు సమర్పితంగా సాగుతున్న జై సంవిధాన్ కార్యక్రమం తెలంగాణలో విజయం వైపు కొనసాగుతోందని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్, డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, ప్రేమ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, మస్నా వెంకటేష్ నేత, అడికె అర్జున్, ఎల్లప్ప, యంజాల శేఖర్ నేత తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే సభను విజయవంతం చేయాలి



**సిద్ధిపేట :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4 వ తారీఖున హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభకు సిద్ధిపేట నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ప్రజలు భారీగా తరలిరావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్ధిపేట నియోజకవర్గం కార్యకర్తల నాయకుల సమావేశాన్ని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3.00 గంటలకు సభ ప్రారంభం అవుతుంది అని అన్నారు. కావున సిద్ధిపేట నియోజవర్గం నుంచి ఉదయం 11.00 గంటలకల్లా సిద్ధిపేట లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్దకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకోవాలని అన్నారు. క్యాంపు కార్యాలయం నుంచి భారీ ఎత్తున వాహనాల్లో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియానికి తరలుదాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు వివరించాలని సమయం తక్కువగా ఉన్నందున స్వచ్ఛందంగా ప్రజలు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దేవులపల్లి యాదగిరి మార్క సతీష్ గౌడ్ ముద్దంలక్ష్మి రియాజుద్దీన్ కలిముద్దీన్ ఆనంద్ వహాబ్ హర్షద్ వహీద్ ఖాన్ సాయి ప్రతాప్ గోపికృష్ణ తప్పెట్ల శంకర్ ముత్యాల యాదగిరి రంగు అశోక్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

**మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మణికొండ మున్సిపాలిటీ ద్వారా ల్యాంకో హిల్స్ మొదలుకొని లక్ష్మీనగర్, అంజలీ గార్డెన్ వరకు 2022 లో రోడ్డు వేశారని, గత అసెంబ్లీ ఎన్నికల సమయం 2023 లో టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి స్వలాభం కొరకు మణికొండ మున్సిపాలిటీ ల్యాంకోహిల్స్ దాటిన తరువాత లక్ష్మీనగర్ మొదలుకొని అంజలీ గార్డెన్ వరకు రహదారి మధ్యలో డ్రైనేజ్ పెద్దలైన్ వేయడం కోసం వారు రోడ్డును త్రవ్వడం చేసిన నిర్వాకం వలన ప్రజాధనం దుర్వినియోగం చేశారని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పై పెచ్చు నాలుగైదు పర్యాయాలు రోడ్డు కృంగిపోవడం ప్రజలు ఇబ్బందుల పాలవడం దరిమిలా మున్సిపాలిటీ అధికారులు అందుకు తగ్గట్టు తూ..తూ.. మంత్రంగా నాసిరకంగా మరమ్మత్తులు చేయడం మినహా అందుకు సంబంధించిన టీమ్స్ ఫోర్ ప్రాజెక్ట్ వారి వద్ద నుండి ఎలాంటి నష్ట పరిహారం వసూలు చేయకపోవడం ఏంటని అన్నార. అప్పటి మున్సిపాలిటీ ప్రజా పరిపాలకుల సభ (కౌన్సిల్) నిర్వాక ఫలితం అని స్థానికులు వాపోయారని మండిపడ్డారు. సంఘటితంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు బుధవారం రోజున స్థానిక సమస్యలు తెలుసుకోవడానికి తిరిగినట్లు తెలిపారు. ఇండ్ల మధ్యలో పర్యావరణ పరిరక్షణకు విరుద్ధంగా రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ నడుపుతూ అందుకు సంబంధించిన వాహనాలు తిరగడంలో కూడా రోడ్డు ధ్వంసమౌతుందని, ఈ విషయమై స్థానికులకు భారత రాష్ట్ర సమితి మణికొండ మున్సిపాలిటీ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ప్రజా పరిపాలన సమయం ముగిసిన ప్రస్తుత తరుణంలో రూ.60 లక్షల బడ్జెట్ తో రోడ్డును వేయడానికి పూనుకోవడం, ప్రజాధనం దుర్వినియోగం పరచడమని తెలియపరుస్తూ కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, మహమ్మద్ ఆరీఫ్, సుమనళిని, షేక్ ఆరీఫ్, శ్యామలేట్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకట్ స్వామిని సన్మానించిన నార్సింగ్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామిని నార్సింగ్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకట్ స్వామి మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్, నవీన్, గుడిసెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు దారుణ హత్య



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** యువకుడు హత్యకు గురైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్ కు చెందిన రోషన్(35) వారం రోజుల క్రితం మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడకు బతుకు దెరువు కోసం వచ్చాడు. పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడు మురళీధర్ అనే వ్యక్తి దగ్గర పని చేస్తున్నాడు. కాగా మంగళవారం సుమారు అర్ధరాత్రి సమయంలో రోషన్ దారుణ హత్యకు గురయ్యాడు. దీంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి తాగి కార్మికుడిపై దాడి చేసినట్లు సమాచారం. హత్యానంతరం రోషన్ స్నేహితుడు పరారైనట్లు పోలీసులు తెలిపారు. క్లూస్ టీం, జాగిలాలను రప్పించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం



**చౌటుప్పల్, జూలై 02( ప్రభాత సూర్య)** మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండవ,నాల్గవ,ఆరవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని బొమ్మకంటి శ్రావణి ( బీఎస్సీ - ఎంపీసీఎస్- ) 10/10 ఎస్జిపిఏ సాధించగా...మరో 25 మంది పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ ఎస్జిపిఏ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ..లక్ష్య సాధనకై నిత్యం కృషి చెయ్యాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు






# ‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్‌లో బాలకృష్ణ!

తెలుగు యువతను విశేషంగా ఆకట్టుకున్న సినిమాలలో ‘ఈ నగరానికి ఏమైంది?’ ఒకటి. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ని అందుకుంది. అయితే ఈ సినిమా సీక్వెల్ కోసం ప్రేక్షకుల ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా సీక్వెల్‌ను ప్రకటించాడు దర్శకుడు తరుణ్ భాస్కర్. ‘ఈ%చీ%ఈ రిపీట్’ అనే టైటిల్‌తో ఈ సీక్వెల్ రాబోతుండగా.. విశ్వక్ సేన్, సాయిసుశాంత్‌రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను ఈ సీక్వెల్‌లో కూడా హంగామా చేయనున్నారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో నటుడు నందమూరి బాలకృష్ణ (%దీుశ్రీుఎతీఅంష్ట్రఖు%) అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్వక్ సేన్‌కి బాలయ్య అంటే ప్రత్యేక అభిమానం. ఇప్పటికే ఈ విషయాన్ని చాలాసార్లు పలు ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు. అయితే ఈ రిలేషన్‌తోనే బాలయ్యని ‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్‌లో నటించమని విశ్వక్ అడిగినట్లు తెలుస్తుంది. దీనికి బాలయ్య కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. అయితే ఇది నిజమో కాదో తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డి.సురేశ్‌బాబు, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.



# చివరి శ్వాస వరకు నటిగానే ఉంటా.. ‘డాక్టర్’ రూమర్‌పై హీరోయిన్ క్లారిటీ

కోమలి ప్రసాద్ నటిగా తెలుగు తెరపై తనకు వచ్చి అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా పేరు సంపాదించుకున్నారు. ఇక త్వరలోనే ‘శశివదనే’ చిత్రంతో తెరపైకి రాబోతోన్నారు. ఈలోపు కోమలి ప్రసాద్ మీద సోషల్ మీడియా, మీడియాలో ఓ అసత్య ప్రచారం మొదలైంది. యాక్టింగ్ కెరీర్‌ను వదిలి పెట్టారని, డాక్టర్ వృత్తిలోకి వెళ్లారని కోమలి ప్రసాద్ మీద రూమర్లు క్రియేట్ చేశారు. దీంతో ఈ వార్తల్ని ఖండిస్తూ కోమలి ప్రసాద్ సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. ‘అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్ట్‌లను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను. త్వరలో కొత్త ప్రకటనలతో మీ అందరినీ చాలా గర్వపడేలా చేస్తాను’ అని కోమలి ప్రసాద్ అన్నారు

# అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని మరెవరూ టచ్ చేయలేరు..

పుష్ప2 సినిమా అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని ఆకాశానికి చేర్చిందనేది తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక మంది టాప్ స్టార్స్ ఉండగా ఒక్కసారిగా వీరందరినీ మన బన్నీ దాటేశాడు. తన తదుపరి సినిమాకి ఏకంగా రూ.300కోట్ల రెమ్యునరేషన్ అందుకుంటున్నాడనే వార్త టాప్ బాలీవుడ్ స్టార్స్‌కి కూడా దిమ్మదిరిగిపోయేలా షాక్ ఇచ్చింది. ఓ వైపు ఎంతో కాలంగా ఇంటర్నేషనల్ స్టార్స్‌గా వెలుగొందుతున్న ఎందరో బాలీవుడ్ హీరోలు, మరోవైపు ఇటీవలే గ్లోబల్ స్టార్స్‌గా మారిన దక్షిణాది హీరోలు.. మరి వీరందరిలో భవిష్యత్తులో బన్నీని బీట్ చేయగల హీరో ఎవరు? అనే ప్రశ్నలు చర్చలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని బీట్ చేయడం ఇప్పట్లో మరెవరికీ సాధ్యం కాదు ఓ టాప్ డైరెక్టర్ తేల్చేయడం విశేషం. ఆయన కూడా సాదా సీదా హిందీ సినిమాల దర్శకుడేమీ కాదు అనేక హిట్ చిత్రాలు అందించిన అగ్రగామి బాలీవుడ్ దర్శకుడు మధర్ భండార్కర్ తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ అభిప్రాయం వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. “సమీప రోజుల్లో, ఎవ్వరూ కూడా అల్లూ అర్జున్ దక్కించుకున్న క్రేజ్‌ను కనీసం తాకలేరు. ఆయన నిజమైన పాన్‌ఇండియా స్టార్” అని మధుర్ భండార్కర్ అన్నారు. అంతేకాదు.. పుష్ప సినిమా కోసం అల్లు అర్జున్ ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసిన తీరు. ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ భారీగా మాస్ ఆకర్షణను సంపాదించి పెట్టిందని ప్రాంతాలకతీతంగా అల్లు అర్జున్‌ను ప్రేక్షకులతో కనెక్ట్ చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. పుష్ప సినిమా విజయం గతంగా మారిపోయినా ఇప్పటికీ అల్లు అర్జున్‌ను ప్రశంసిస్తున్న వారి జాబితా అంతకంతకూ పెరిగిపోతుండడం విశేషం. బన్నీని ఆకాశానికి ఎత్తేస్తున్న బాలీవుడ్ ప్రముఖుల్లో మధుర్ భండార్కర్ మాత్రమే కాదు అల్లు అర్జున్ మాత్రమే పుష్ప చేగలడంటూ బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ అన్నాడు. అతని ఎనర్జీ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ యువ హీరో కార్తీక్ ఆర్యన్ పొగిడితే...ఐకాన్‌స్టార్‌తో ఒక్కసినిమాలో అయినా నటించాలని ఉందని బాలీవుడ్ నటి అనన్య పాండే తపిస్తున్నారు. అతని లాంటి డ్యాన్సర్‌ని చూడలేదని టాప్ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ తేల్చేశారు. ఆయన ఎనర్జీ మరెవరికీ సాధ్యం కాదు అని బాలీవుడ్‌లో ఎనర్జిటిక్ హీరోగా పేరున్న షాహిద్ కపూర్ ఒప్పేసుకున్నాడు. అతనో స్టైల్ ఐకాన్ అంటూ మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్‌లు...అభివర్ణించాడు. ఇలా ఎందరో బన్నీపై భారీ స్థాయిలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న అల్లు అర్జున్ అట్లీల సినిమా పై అంచనాలను వీరి అభిప్రాయాలు మరింతగా పెంచేస్తున్నాయనేది నిజం. ఈ నేపథ్యంలో ఆ స్థాయి అంచనాలను అందుకోవడానికి బన్నీ అట్లీ ద్వయం మరింతగా కృషి చేయకతప్పదు.



# బాలీవుడ్‌లో అవకాశాలు.. నా అభిమానులను బాధపెట్టే సినిమాలు చేయను



మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్‌తో తీశారు. టాలీవుడ్‌లో ఎవరూ దొరకలేదా? అంటే? వరుస ఫ్లాపులు అందుకున్న తనతో కన్నప్ప వంటి మైథాలజీ సినిమా తీసేందుకు ఎవరూ ముందుకు రారని అసలు విషయం చెప్పారు. అందుకే మహాభారత్ సీరియల్ తీసిన ముకేశ్‌తో కన్నప్ప సినిమాను తెరకెక్కించినట్లు వెల్లడించారు. మరి హీరోగా బాలీవుడ్‌లో అడుగుపెట్టే ఆలోచనలేమైనా ఉన్నాయా? అంటే విష్ణు ఇలా స్పందించారు. ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. చాలాకాలం క్రితం హిందీలో సినిమా చేయమని కొందరు నన్ను సంప్రదించారు. కానీ వారు ఆఫర్ చేసినవేవీ నాకు నచ్చకపోవడంతో అక్కడ సినిమాలు చేయలేదు. పైగా నటుడిగా నాకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నాను. అదే సమయంలో అభిమానుల ప్రేమను పొందాను. వారిని నేను గౌరవించాల్సిన అవసరం ఉంది. ఏవి పడితే అవి చేసి వారిని నేను బాధపెట్టలేను. ఉదాహరణకు స్టార్ హీరో అజిత్‌ను తీసుకుందాం. ఆయన ఇండియాలోనే పెద్ద సూపర్‌స్టార్స్‌లో ఒకరు. షారూఖ్ ఖాన్ అశోక మూవీలో ఆయన సైడ్ రోల్ చేశారు. అది నాకు నచ్చలేదు. అజిత్ అన్నతో మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు.. మీరు ఇంత చిన్న పాత్ర చేసినందుకు నిరాశచెందాను అని చెప్పాను. అందుకాయన చిన్నగా నవ్వి సైలెంట్‌గా ఉండిపోయారు. కాబట్టి ఏదో ఒక రోల్.. అని లైట్ తీసుకుని సినిమా చేయలేను. జనాలకు నచ్చినా, నచ్చకపోయినా నా ఇష్టమొచ్చిన సినిమాలు చేస్తా అని సెల్ఫిష్‌గా ఆలోచించలేను అని విష్ణు చెప్పుకొచ్చారు. కన్నప్ప సినిమా విషయానికి వస్తే.. విష్ణు తిన్నడు/కన్నప్పగా నటించారు. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌లాల్, శరత్‌కుమార్, కాజల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ లభించింది.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.